# తెలుగు పేపర్-2

**(ప్రథమ భాష)**

**సమయం : గం॥ 2.45 ని॥** **మార్కులు: 50**

**సూచనలు : 1. ప్రశ్నా పత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.**

**2. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి గం॥2.30 ని॥లు సమయం ఉంటుంది.**

**3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే వ్రాయాలి.**

**4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా వ్రాయాలి.**

## సెక్షన్-1

**I. అవగాహన - ప్రతిస్పందన** **16 మా**

**అ) రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన క్రింది వానిని సంఘటనను గురించి సరైన కమంలో వ్రాయండి.** **1×4=4 మా**

1.(అ) సుగ్రీవుడు ప్రాణభయంతో ఋష్యమూక పర్వతాన్ని చేరుకున్నాడు.

(ఆ) బలవంతంగా నన్ను రాజును చేశారు కొంతకాలానికి వాలి వచ్చాడు.

(ఇ) రామలక్ష్మణులను చూసిన సుగ్రీవుని గుండెలో రాయిపడ్డట్టయింది.

(ఈ) హనుమంతుని మాట తీరు శ్రీరాముణ్ణి ఆకట్టుకుంది.

(లేదా)

(అ) ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి హనుమంతుణ్ణి బంధించాడు.

(ఆ) సింహిక అనే రాక్షసి హనుమంతుని మింగాలని చూసింది.

(ఇ) హనుమంతుడు మహేంద్ర గిరి శిఖరం మీద అడుగుపెట్టాడు.

(ఈ) శ్రీరామ కార్యానికి వెళుతున్న హనుమంతునికి సూర్యుడు తాపాన్ని కల్గించలేదు.

**ఆ) క్రింది అపరిచిత పద్యములలో ఒకదానిని చదివి భావాన్ని వ్రాయండి.** **1×4=4మా**

2. ఆచార్యునకెదిరింపకు
బ్రోచిన దొర నింద సేయబోకుము కార్యా
లోచనములొంటి జేయకు
మాచారము విడువబోకుమయ్యకుమారా!

(లేదా)

ద్యుమణి పద్మాకరము వికచముగ జేయ
గుముద హర్షంబు గావించు నమృత సూతి
యర్థితుడు గాక జలమిచ్చు నంబు ధరుడు
సజ్జనులు గారె పరహితా చరణమతులు

ఇ. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు తగు సమాధానం వ్రాయండి. **4×1=4 మా**

రామాయణ, భారతాలు భరతజాతి ప్రపంచానికి అందించిన ఇతిహాసాలు ఇతిహాసం అంటే ఇంతకు ముందు జరిగిందని అర్థం రామాయణం మానవ ఆదర్శ జీవనాన్ని కళ్ళకు కడితే మహాభారతం మానవ జీవితంలోని మంచి చెడులను విశ్లేషిస్తుంది. వాల్మీకి, వ్యాసమహర్షులు ప్రపంచానికి అందించిన కానుకలు ఇవి. రెండింటి కథలో కథనంలో తేడాలున్న ఉపదేశం ఒకటే ధర్మం జయిస్తుందని తెలపడం మహాభారతంలోని అంతర్గత గ్రంథం భగవద్గీత. కృష్ణుడు అర్జునునికి దీనిని ఉపదేశించాడు. మానవ జీవిత మూల్యాలను అద్భుతంగా తెలుపుతుంది భగవద్గీత. మధ్య యుగాలలో వెలువడిన మహాగ్రంథం పంచతంత్రం. విష్ణు శర్మ పశుపక్ష్యాదుల పాత్రలలో కథలను చెప్పించి మూర్ఖులైన రాజకుమారులను వివేకవంతులుగా మార్చిన ఇతివృత్తం పంచతంత్రం.

3. ఇతిహాసాలు ఏవి?
4. భగవద్గీత ఏమి తెలుపుతుంది?
5. విష్ణుశర్మ వ్రాసిన గ్రంథం ఏది?
6. రామాయణ, భారతాల్లో ప్రత్యేకత ఏమి?

ఈ. క్రింది కరపత్రం చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **4×1=4 మా**

<u>స్త్రీ విద్యను ప్రోత్సహిద్దాం – ఆడపిల్లల చదువు భవితకు వెలుగు</u>

సోదర సోదరీణులారా!

విద్య జ్ఞానమును కలుగజేస్తుంది. చదువుకున్నచో మంచి చెడులు గ్రహించే జ్ఞానం పెంపొందుతుంది. చదువు దేశాభివృద్ధిలో ముఖ్యపాత్ర కలిగివుంది. నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించిన దేశాలు మాత్రమే అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయి.

తరతరాలుగా మనదేశంలో విద్యాగంధానికి మహిళలు దూరమయ్యారు కనుక మనదేశం ముందుకు వెళ్ళలేకపోతున్నది. ఇది వాస్తవం. ఒక పురుషుడు చదువుకుంటే ఉద్యోగం చేసి కుటుంబాన్ని పోషించగలడు. అదే ఒక స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబంలో అందరూ చదువుకునేలా చేయగలదు. అందుకనే “ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు” అన్నారు. కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం, సమాజాభివృద్ధి వలన దేశం అభివృద్ధి చెందుతాయి. స్త్రీలు చదువుకుంటే దురాచారాలు మటుమాయమౌతాయి. సమాజంలో స్త్రీ విద్య అభివృద్ధి చెందినపుడు మాత్రమే దేశం పరిపూర్ణ అభివృద్ధిని సాధించినట్లవుతుంది. స్వాతంత్ర్యం నిజంగా దేశానికి అప్పుడే లభిస్తుంది. మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించండి.

ఇట్లు
స్త్రీ విద్య ప్రోత్సాహక సమితి,
బుచ్చి.

7. దేశాభివృద్ధికి కీలకమైనది ఏది?
8. స్త్రీ విద్యావంతురాలైతే ఏవేవి అభివృద్ధి చెందుతాయి?

9. ఇల్లాలి చదువు – ఇంటికి వెలుగు నినాదం దేన్ని చాటుతోంది?

10. చదువు వల్ల కలిగే ఫలితం ఏమిటి?

## సెక్షన్–2

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** **22 మా**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **5×2=10మా**

11. పఠనీయ గ్రంథంగా ఇచ్చిన రామాయణం నందలి జటాయువు స్వభావాన్ని వివరింపుము?

12. మందర మాటలు వినిన కైక పాత్ర ద్వారా నీవు ఏమి గ్రహించావు?

13. రావణుని శక్తి సామర్థ్యాలు తెలిసికొనుటకు హనుమంతుడు ఏమి చేశాడు?

14. అహల్య శాప వృత్తాంతమును వ్రాయండి?

15. విభీషణుడు, మంత్రులలో సమావేశమైన రావణునితో ఏమని హితవు పల్కినాడు?

**క్రింది ప్రశ్నకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **1×4=4 మా**

16. భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నీవు ఎలా చెప్పగలవు?

(లేదా)

సీతారామ కళ్యాణాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి?

**క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు వ్రాయుము.** **2×4=8 మా**

17. "పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు" ఈ అంశంపై వ్యాసాన్ని వ్రాయండి?

(లేదా)

నేడు ప్రబలుతున్న డెంగ్యూ వ్యాధి నివారణా చర్యలను గూర్చి తెలియజేస్తూ మీ మిత్రునకు లేఖ వ్రాయండి?

18. మీ పాఠశాల వార్షికోత్సవాన్ని గూర్చి తెలియజేస్తూ కరపత్రం తయారు చేయండి?

(లేదా)

"రైతు భరోసా" పథకంతో ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సహాయాన్ని గూర్చి ఇద్దరు రైతుల సంభాషణను ఊహించి వ్రాయండి?

## సెక్షన్–3

**III. భాషాంశాలు :** **12 మా**

**క్రింద ఇవ్వబడిన జాతీయాలు, సొంతవాక్య ప్రయోగాలకు చెందిన ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు వ్రాయండి.** **3×2=6 మా**

19. సుగ్రీవాజ్ఞ : జాతీయాన్ని వివరిస్తూ సొంతవాక్య ప్రయోగం చేయండి.

20. 'అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం' అనే అర్థంలో ఏ జాతీయాన్ని వాడుతారు, ఆ జాతీయాన్ని సొంత వాక్య ప్రయోగం చేయండి?

21. "పనికిరాని వాటిని ఏరిపారేయడం "ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో వ్రాయండి?

క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు వ్రాయండి. **12×1/2=6 మా**

22. "యౌవనము ఝరీ వేగతుల్యము. జీవనము బుద్బుదప్రాయము" ఆధునిక వచనరూపంలోనికి మార్చుము.

23. "ఆ సన్యాసి చెప్పగా విని ఎంతో దు:ఖించాను" సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి వ్రాయండి?
    అ) ఆ పరివ్రాజకుడు చెప్పగా విని మిక్కిలి బాధపడ్డాను.
    ఆ) ఆ పరివ్రాజకుడు చెప్పగా విని మిక్కిలి ఖిన్నుఁడనయితిని
    ఇ) ఆ సన్యాసి చెప్పగా విని ఎంతో ఖిన్నుడయితిని.

24. భగీరథుడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంకల్పం నుంచి ప్రక్కకు తప్పుకోలేదు. గంగను పాతాళంలోనికి తీసుకొనిపోవుటలో సఫల మనోరథుడు కాబడ్డాడు. (పై వాక్యాలలో ఉన్న కర్మణీ వాక్యాన్ని గుర్తించి వ్రాయండి)

25. వ్యాసునిచే భిక్షా పాత్ర పగులగొట్టబడింది. (ఈ వాక్యం కర్తరీ వాక్యంగా మారినపుడు ఇలా వుంటుంది) వ్యాసుడు భిక్షాపాత్రను ..................................

26. "వఱదైన చేను దున్నవద్దు" అని కవి అన్నాడు. పరోక్ష కథనంగా మార్చి వ్రాయండి.

27. క్రింది వానిలో ప్రత్యక్ష కథనాన్ని గుర్తించి వ్రాయండి.
    అ) తనని కనని తల్లి నీవుయని, ఆమెను తన తల్లిగా గౌరవిస్తానని శివాజీ అన్నాడు.
    ఆ) "నన్ను కనని తల్లివి నీవు. నిన్ను నా తల్లిగానే గౌరవిస్తాను" అని శివాజీ అన్నాడు.
    ఇ) నన్ను కన్న తల్లివి నీవు కనుక తన తల్లిగానే గౌరవిస్తానని శివాజీ అన్నాడు.

28. "రాత్రి అంతా పొలంలో జాగారం చేశాం" ఈ వాక్యాన్ని వ్యతిరేకార్థక వాక్యంగా మార్చి వ్రాయండి.

29. సమ ప్రతిపత్తి గల రెండు గాని అంతకంటే ఎక్కువ వాక్యాలు కలసితే ఏర్పడే వాక్యం ఏది? వ్రాయండి?
    అ) సంయుక్త వాక్యము ఆ) సంశ్లిష్ట వాక్యము ఇ) వైరుధ్య వాక్యము

30. క్రింది వానిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) వచ్చి – వస్తూ = క్త్వార్థకాలు
    ఆ) వస్తే – వస్తా = చేదర్థకాలు
    ఇ) చేస్తూ – చూస్తూ = శత్రర్థకాలు

31. 'దయచేసి నన్ను కాపాడు' ఏ రకమైన వాక్యము.
    అ) నిశ్చయార్థక వాక్యము ఆ) విధ్యర్థక వాక్యము ఇ) ప్రార్థనార్థక వాక్యము

32. రాధ సంగీతం నేర్చుకొని, నృత్యం చేసింది. ఏ రకమైన వాక్యము గుర్తించి వ్రాయండి.
    అ) సంశ్లిష్ట వాక్యము ఆ) నిషేధార్థక వాక్యము ఇ) అనుమత్యర్థక వాక్యము

33. చిలుకల గుంపును చూడగానే "అబ్బా! ఆ దృశ్యం ఎంత బాగుంటుందో"! అనిపించింది. (ఈ ఆశ్చర్యార్థక వాక్యాన్ని ప్రశ్నార్థక వాక్యంగా మార్చి వ్రాయండి).